# తొండిపంపు

"శందిబి"

"తొండితంత్రాలో తెల్లబట్టోళ్ళ ప్రాతినిధ్యం పెట్టడం ఎవరిగను. మా నాన్నగారూ వారి తండ్రిగారూ కూడా కొలతలేదుట దీన్కి" అంటూ సూరన్నతో గ్రామకరణం అని "లాగంగ్రా జిల్లెను-పగ్గం పగడ్బందీగా పట్టుకోవాలి. ఒక్క టింత తేడా రాగూడదు" అదలించాడు పట్టుకొండడనీ చాకలి సూకొలుసీని. ఆరో నెంబరుకీ, బీమెమాలకీ కొత్త అలవాటు ఆ గ్రామ సవుల్లర్లకు పాతికేళ్ళనుంచి. ఫాల్గుణం సెలవు బుచ్చుకుంటూ మత్కథవసంతం తొంగిచూస్తున్న చిరువేసవి ఎండ చిత్రెత్తించడానికి చీకాకుపడుతోంది. గుబురుగా రోడ్డువార కుటిరం అక్కళ్లేకండావున్న చింతనీడన నిలబడ్డ భూమందు సూరన్న, మేనల్లుడు వెంకట్రాజు నవ్వుకున్నారు కరణంగారి మాటలు విని. పిడిగోయ్యలాంటి తొండశి వెనుపట్టే కుంద్రాయివంటి సూకొలు దూదురుగొమ్మ పగ్గంలాగుతుంటే చెమటలు చిమ్ముతున్నాయి.

చిరుమువ్వల కొత్తగి తలగట్టిన సవారీబండి చప్పుడు విని కరణం పూరుముగపుంతవైపు మాపునిగుడించాడు — "బండెవరిదోయ్" సూరన్నను అడిగాడు సిరా చిట్లంగట్టి అంకె రాయనంటూ మూరాం పెట్టే పుటకలం విడిపి. చేతులు కళ్ళకడ్డంచి సూరన్న ఎదురెండ లోకి పరకాయించి "రాములూ! చూడు—ఎవరిదో? అన్నాడు. "మావయ్యా! అమ్మొస్తోంది — చేనికొత్త జూడ్డానికేమో" మేనల్లుడు రెండోవాడు సందేహం సన్నగా వెలిబుచ్చుకున్నాడు. పిల్లిలా ఆలోచిస్తూ నేవున్నారు, నాలుగుకాళ్ల సవారీమీద ఒక్క ఉదుటులో గిత్తలు బండితో అమ్మాయిని చింత క్రిందకు తీసుకొచ్చి పాలికాపు తల్లత్రాళ్లు లాగి పట్టడంతోనే ఆగిపోయాయి. "పెడగా సీసెవిప్పేయ్‌రా" పాలేరును ఆజ్ఞాపించి "నీవూ రావాలేంటే మధ్యాహ్నం పని గట్టుకుని చేను చూడ్డానికి" చెల్లెల్ని అడిగాడు సూరన్న. "ఇంతకాలానికి పంపకాలౌతున్నాయంటే నాన్నా— అంతరాద్ధాంత సిద్ధాంతాలయ్యాయిగదా! ఇంటిదగ్గిర ఏకులాడికి విసిగివిసిగి ఇలాగొచ్చాను" యాభయ్యోవ్యపడి సమీపిస్తున్న అమ్మాయి అన్నతో నివేదించి నుదుటిమీది చెమట బిందువుల్ని మల్లురేకు కొంగుతో చెరుపుకుంది.

రెండు జాములు కొత్త వడిచింది. పచ్చాకం నేల...పాటి పంపు—గట్టుపుట్ట అడ్డురాలేదు—రోడ్డువారదంప—కరణం ఖచ్చితంగా లెక్కతేల్చాడు. "వెరసి యాభైరెండెకరాల వలభైఅయిదు సెంట్లు"అన్న అయన్ను రెట్టించి "సరిగ్గా చూశారా బాబూ! అన్నదమ్ముల పంపకాలు. తేడా రాగూడదు" అన్నాడు సూరన్న. అమ్మాయి సీమవెండి తప్పేలాతో తెచ్చిన వెన్న తీసినమజ్జిగ రెండు గ్లాసులు కరణంగారికిచ్చింది ఉపచారంగరించి. మిగిలింది మేనమామా మేనల్లుళ్లూ త్రాగారు. "కత్రాబండి" అన్న భూమందుల మాటందుకుని కమతగాడు గడ్డిపరకలు నోళ్ల బండిలో పక్కి గిత్తల కిర్రకిరలంటుకొచ్చి జడవిడిచి కాకి పాలిసిత్తిన మోపి "ఎక్కండమ్మా" అన్నాడు. "నాన్నగారూ! మీరు ముందెక్కండి" అని అమ్మాయి కరణాన్ని కోరింది. ఆయన ఎక్కాడు. సూరన్నా వెంకట్రాజూ, శ్రీరాములూ వారి వెనకాలనే ఎక్కారు. పాలేరు పోలుగ్గ తెల్చి బండిని వెనక్కి వంచాడు—అమ్మాయియొక్క దండిమీద కాలుమోపి బండిలో కూర్చుని "ఊఁ—పోనియ్" అంది. మువ్వల గలగలతో సవారీబండి పూరివైపు సాగింది.

"మాకారా! నాన్నగారూ! వాళ్లొకళ్లు రాలేదు పంతం బట్టినట్టు. ఏంటో ప్రేమలూ అభిమానాలూ అని పెద్దకబుర్లు చెబుతారు. చూస్తూ చూస్తూ మైనర్ల ఆస్తి పంచిపెట్టలేక పోయాడు పిల్ల పెదబాబు. ఎంత కన్నెరగని ఆడముండని పిల్లింటికొచ్చి పిల్లకి ముండా మోసి కోర్టుకెక్కి సమస్తా జప్తులూ చేయిస్తేగదా ఈకాడికి తెకిందివ్యవహారం. ఎన్నోసార్లు వల్లెవేసిన పాటే పాడుతోంది అమ్మాయి ఉబక అప్పుకోలేక.

"పోన్లెద్దూ వాళ్లా పిల్లా ఒక్కటే గామటమ్మ. ఈ పదేళ్లా తిన్నాడే అనుకో. పై వాళ్లెం పడేసుకోలేదు" 'కాదన్నవాడు కరణం' అని తన పైజం మానుకోలేదు.

"అలాగంటారేం ముట్టితోపుడుగా గడిచినవాళ్లు తిన్నాడు. కన్నగాడి పెళ్లాం గారికేవి అని ఆవరసని ఆవిడె సగతెట్టకు తిరుగుతోంది. పోనీ బాబూ! వాళ్లా మీగడ పెరుగూ సన్న బియ్యపన్నమూ చాయపప్పూ తింటూంటే మా కింత గంజికేనా గింజలు పారెయ్యలా వొద్దా చెప్పండి. చెరిసగం వాటాగదా తొండిపంపు దంపా, వందయాభై యెకరాల పైచిలుకు మెరకో చేసుకుంటున్నాడు. సోలెడు కందిగింజలికీ, పిసెడు మిరపకాయలకు నోచుకోలేమా? పిల్లలకు చదువులకీ గాయకపు రోజుల్లో ఎంత ఖర్చౌతుందో చెప్పండి—తినీతినకా, అలాగే చిరిగిన చింకి పాతలతోనే బళ్లోకి పంపుతున్నానే—ఫలానావారి తమ్ముడు కొడుకులంటే నా మొహానికేయనా వుండొద్దూ. తిన్నారు తిన్నారు ఇంకెంతకాలం పూరుకుంటాను కోర్టుకెక్కాను—సిగ్గూ శరమూ అనుకుంటే ఈ కొంద్రిగూడా హరించిపోతుందని—ఏమనుకున్నారో యీ పట్టాల వాటాల జాపితాలు రాసెయ్యాల్సిందే— ఇంక పూరుకునేదిలేదు—ఎప్పటికప్పుడు మంచిదికాదనీ, కరణం లేడనీ, కాపులేడనీ తగవులున్నాయనీ పేచీలు పెట్టడం—ఇంతలో తరి రావడం అదునుకి పదును చేసుకోవడం. చినుకడగానే తొండి పంపూడ్చెయ్యడం—పంటలు పండనిచ్చి మళ్లీ మామూలు భాగోతమే మొదలు. కంఠశోష వెళ్లగక్కుతోంది అమ్మాయి. అప్పుడప్పుడు ఆమెకళ్లు చెమ్మగిల్లాయి కూడాను—"ఊళ్ళోకొచ్చాం ఊరుకో—రాత్రికి పరిష్కారం అయిపోతుందిగా. ఈ లోగా నే

[illegible] [illegible] "ఇప్పటికే [illegible]" [illegible] పోగొట్టుకున్నారు [illegible]?

*   *   *

# 2

"పొలాలన్నీ కొలిచారాండీ" వీర్రాజు కొత్త పాటాకుల ఇంటికి [illegible] వచ్చి కడిపోతూ లెక్కలు రాసుకుంటున్న కరణాన్ని.

"ఆఁ" తలెత్తకుండానే సమాధానమిచ్చాడు కరణం.

"ఎంతొచ్చింది?"

"యాభై రెండు యకరాల నలభై అయిదు సెంట్లు"

"బాగా లెక్క కట్టారా"

"ఆ"

"ఎవరెవరొచ్చారు పొలందగ్గరికి?"

"ఊళ్ళో వాళ్ళెవరూ రాలేదు"

"ఈపాటిమీద నేనుండగా అందులో గొలుసులాగడం జరగదనుకున్నాను. మీరూ కొలతకు వెళ్ళకుండా వుండిపుండవలసింది"

"మరి నాకు చెప్పేవా" నాటిగా తప్పుకున్నాడు కరణం.

"వాళ్ళే వచ్చారన్నమాట!"

"ఔను-అమ్మాయీ-కొడుకులూ, సూరన్నా వచ్చారు"

"వాడు తోడుండాలిటండి దానికి"

"సరే-జరిగిందేదో పోనీండి. తొండిపంపు మైనర్లకు రాకుండా చూడాలి. మా లిటిగేషనంతా కనుపించాలి" వీర్రాజు కరణాన్ని గిలిపాడు.

"వాటాలు నీవేగా వేసేది. గనుక ఆలోచించు. వాళ్ళు తీసుకుంటారు"

"ఎప్పుడు ఎవర్నీ నన్ను రచ్చకీడ్వలేదు. వీళ్ళు కోర్టు మొహం చూపించారు. దప్పుగట్టుకు తెగబాటుకున్నారట. పెద వాలు మైనర్లాస్తి తీసేస్తున్నాడని, తెగులు గుదిరిపోవాలు దీనితో"

కరణం పూకొట్టడంతక్క మరేమీ మాట్లాడలేదు—

"కాగితం కలం పుచ్చుకోండి—చెబుతున్నా" అంటూ వీర్రాజు ప్రారంభించాడు—

కరణం జాబితాలు వ్రాస్తున్నాడు—

" 'A' వాటా—మర్రిచెట్టు వెనక్క పల్లం ఖేత్పురా. బమ్మిచేను అనే మెరక రేవడి పూరా. పొట్టిచెల్కలో వాటా బమ్మిరెడ్డివారి కట్టలుసహా. వెన్నపూసచేలో లంక పూరా. గోతలగర్వ చెల్లాయివద్ద కొన్నది. మాన్యంబీడు అనే దంపపూరా. మొత్తం మెరకపల్లం కలసి నూట ఇరవై యకరాలు—

'B' వాటా—చింతలపోడు మళ్ళుసహా, తొండిపంపు పూరా, నివేశన స్థలం పాడి, దొడ్డి, చివరిరాయిచెర్వు కొమ్మకుళ్ళ చెరకి మెరకపల్లాలు అరవై నాలుగెకరాలు కుమారా.

'A' వాటాలోనుంచి 'B' వాటా తీసుకున్నవారికి [illegible] రూపాయలు సకదా యివ్వ నిర్ణయం—" ముగించాడు వీర్రాజు.

"తొండిపంపు [illegible] నాకుకే ఇంచావు?" కరణం ప్రశ్నించాడు.

"[illegible] వుంటే [illegible] భాగంమీదికి [illegible] వచ్చేది."

కిమ్మనకుండా కరణం జాబితా వ్రాశాడు. వీర్రాజు లేస్తూ "కరణంగారూ! మీ ప్రజ్ఞ చూపించాలి. తొండిపంపు వాళ్ళు పడితేస్తే అక్కడనించి రూపాయలు మీకు ధరాతం - చూసుకోండి" అని హెచ్చరించాడు. కరణం నవ్వుకున్నాడు.

రాత్రి రామకోవెలలో సమావేశమయ్యారు—అమ్మాయీ, వెంకట్రాజూ, శ్రీరాములూ, సూరన్నా పక్కపక్క కూర్చున్నారు. వీర్రాజు మేజకుమార్లా మరొకమూల నున్నారు-ముఖ్య పెద్దమనుషులు జంబుఖానామీద కైటాయించారు.

"అమ్మాయీ! వీర్రాజు వాటాలు వేస్తే తీసుకోడానికి మీ కిష్టమేనా?" కరణం అడిగాడు.—

"నాన్నగారూ! అలాగంటారేం—వెయ్యమనండి. వారడి వుంటే, లేక మాకు నచ్చకపోతే యేం చేస్తాం—ఆయన తీసుకుంటారు" అమ్మాయి గడుసుదనం చూపింది.

"మీరు వేశారనుకో—వీర్రాజుకు నొప్పకపోతే" కరణం శౌఖ్యం ధ్వనించింది.

"అదేంటండీ—ఇద్దరికీ ఒకరి పంపకా లింకొకరికి నచ్చకపోతే పెద్దమనుషులచేత వేయించి అర్థం కర్థం యెరగని చంటి బిడ్డచేత చీటీ తీయిస్తాం" సూరన్న మద్దతిచ్చాడు చెల్లెలికి.

"సరే—వీర్రాజూ! వాటాలు వెయ్యి" ఏమీ యెరగనట్లు ప్రశ్నించాడు కరణం—మధ్యాహ్నం కరణమూ తనూ కలసి గూడు పుఠాణీ చేసుకు తయారుచేసిన జాబితా ప్రకారం వల్లించాడు వీర్రాజు—అమ్మాయి ఓపిగ్గా వింది.

"విన్నావా అమ్మాయ్! ఏంవోయ్ సూరన్నా నీవు?" ముదలకించాడు కరణం—

అమ్మాయి అందుకుంది. పెద్దలు ఆలకిస్తున్నారు—

"సరే...బాబూ—చరాస్తులు బళ్ళు, దుక్కిటెడ్లు నాగళ్లు వగైరా?" వీర్రాజే ప్రత్యుత్తరం యిస్తున్నాడు—

"ఏమీ రావు"

"లోగిలిలో వాటా?"

"అదీ లేదు"

"పెరళ్లు"

"ఊహూఁ"

"పెద్దలందర్నీ ఒక్కటి సలువు చెప్పమంటున్నా—గతి ఫలం మాట?" అమ్మాయి యింతటితోనైనా చాలిస్తుందా అని వీర్రాజుకు గొంతుమడి తిగడంలేదు—పెద్దలుమాత్రం 'అదుకై తే

కరణం—శెనోపే ఇప్పుడు నడిగొస్తోంది వాళ్లకాళ్ల—వీర్రాజు ఇంటి కక్కొట్టుకుపై కోలాటసుట్టలిపు కట్టగిలాలా అనుకుంటూ మూడలంగాని వాళ్ళు ఆశ్రయించుకుంటున్నాడు.

వీర్రాజు కొన్నపాటి ఆకేసు వేసుకొంటున్నాడు—ఖర్చీ వేసట్లు" అయాసంతో అన్నాడు—అయ్యబాబో! బాపుగారు కొచ్చినంత కోపం వచ్చింది. పెద్దకేమీ అవమానం ఆమెను ఆశ్చర్యం అనేకంగూడా కలిగించింది. ఇంకా వీర్రాజు ఓడిపి మూగనోము పట్టాడు.

"కరణంగారూ—తొండిపంపు వాడూ నాకు రెప్పు వ్రాయించి పారిఖత్తు రిజిష్ట్రీ చేయింపించండి" అని చెప్పింది—సభలో అంతా స్తంభీభూతులైపోయారు. కరణం గజ గజ వణికాడు.

* * * *

## 3


"మొత్తానికి వీర్రాజు గట్టివాడే. అమ్మాయికి ఆవేశం ఎక్కించి మెరుగువాటా తనకే వచ్చేటట్టు చేశాడు. ఆవిడెంచేత అనలేకపోయిందో 'నీ వాటా లేస్తా నీవు తీసుకో'మని? తొండి పంపు ఒకే ఒక్క ముక్క వుంచెయ్యడంలో వీర్రాజు తెలివి వుపయోగించాడు. మైరావణుడంతవాడు మొత్తానికి. ఇలాగే నోరు మాలిన మైనరు పడ్రాళ్ల ఆస్తులు పడేసుకుంటూరు. నోరుంటే తలగాస్తుంది" రామకోనెలలో రవ్వంతైనా పెదిమ మెదప లేకపోయిన పెద్దమనుషుల మాటలు మాటుమణగినపల్లెవీధుల్లో, స్వంతకొంపల్లో, ఒండొరుల మధ్య వృథాగా ప్రతిధ్వనించి వూరుకున్నాయి.

మన్మథచైత్ర శుద్ధ విజయనాడు పారిఖత్తు రిజిష్ట్రీ. వీర్రాజు ముఖం ఏదీ కలిమిడిగా లేదు. కారణం తాను యెంత చెయ్యదాట



జీవయాత్ర (లినోకట్)

చిత్రకారుడు: శ్రీ వేలూరి రాధాకృష్ణ



సంతాల్ జాతి కుటీరం (లినోకట్)

చిత్రకారుడు: శ్రీ వేలూరి రాధాకృష్ణ

పెట్టగూడదనుకున్నా తొండిపంపు జారిపోవడమే. రిజిష్ట్రారు ఆఫీసుముండి బళ్లుమళ్లుతున్నాయి. "ముదరామాట అడగండి" కరణాన్ని భుజం తాటించాడు వీర్రాజు.

"ఏమంటావ్? అమ్మాయీ?" ప్రశ్నించాడు కరణం.

"తొండిపంపు మినహాయించి చిల్లర ప్రతులు తేరం పెట్టించండి" చదరంగపు పెత్తులో నదురూ బెదరూ లేకుండా పావులు నడిపే గజాటకాడు కూడా యింత నైశిత్యం ప్రదర్శించలేడు. మరి అమ్మాయి దిలాసా యేమిటో!

ఈ ముక్క చేరింది వీర్రాజుకు. వూళ్లో కాలు పెట్టడంతోనే ప్రచారం ప్రారంభించాడు చింతలపోడు, చిన్న వీరాయి చెరువ్ కొమ్మ మళ్లూ యెవరూ కొనగూడదని. పెద్దకొంపుగారిక తిక్కి అడ్డు లేదు—ఊరంతా ఒక చేకట్టు. "ఎవరూ కొనడంలేదు" అన్న కరణం గారి మాటలు వినివినిపోయింది. "ఈ వూళ్లో దంప తక్కువగదా అండి మళ్లు చేస్తాయి కాలుగు వేలు" అని కరణం వంక చూసింది అమ్మాయి. "పాటపెట్టి స్తేనో" అడిగింది. "అమ్మాయీ వీటిని నీ ప్రక్రి—పట్టి పగలు చెయ్యబట్టుకుంటే రాని దానికి రాత్రి కన్నగి పేట్టు" సామెతన్నాడు కరణం. అమ్మాయి తెగించింది "వీమైతేగానీండి. ఆ మూడు వేలకు వూటా చెడుతున్నా" ఆమె సాహసానికి కరణం ఆశ్చర్యపోయాడు. ఎలాగోలాగా వతమతమై తనకు మూడువందలు కమీషనువచ్చే షరతుమీద ఒకత్తె రహస్యంగా లాక్కొచ్చి రాత్రికి రాత్రే అగ్రిమెంటు పూర్తిచేశాడు. అయితే అతి జాగ్రత్తతో ఒకషర్తు మాత్రం ఇరికించాడు "మీకుగాని మీ స్థానీయులక్కగాని వీరు

పొక్కుతూన్నా గాని నా అదృష్టంకొద్దీ యీసారికి దస్తావేజు వ్రాయించి యిచ్చుకుంటానను" అన్నాడు. అగ్రిమెంటు సంతకం పూర్తి అయిందో లేదో అగ్గి అంటుకున్నట్టు ఫర్లు అందుకుని వీర్రాజును. సొప్పకూడి కోయించి కల్లెంలకెక్కాడు. నాసో కీటి మనిషి. ఒకదఫాగా చేదు—లింగతనంగా తను మళ్ళీ చెరువు నాలుగో పిట్టలపేటలో నీరు మళ్ళించుకున్నాడు. వారం పోసి ప్రంత పోసుకునా పొలంకేనాటికి రెండుకంచాలు గలుప్తుకున్నాడు—అతనో సెంబులలో ఆగకలాలు తేడుపుకున్నా మాసెకరాలే రాయించుకుంటున్నాడు. వెనక పెద్దకాపు తనకొడుకు పెళ్ళికి చెయ్యవలసిన ఏర్పాటులు సాయంచేశాడు. పెద్దకాపుగారి కనుతం కలుగ చేసుకోకపోతే కంచెగాలుసరించి తన తగవు పెట్టి పొరుగువాడితో కోట్లాటకు దిగినప్పుడు తన పని పుట్టాసీదా అయిపోయేది. ఇవన్నీ తల్చుకుని క్రయదారుకు గిజగిజలాడేవు. వాటిని వరసవారీగా పెద్దకాపు తల్లిస్తుంటే, అగ్రిమెంటు తుదకంటా చదివాడు వీర్రాజు—"నీ యిష్టం వచ్చినవాడికి రాసిస్తానంటోంది. అట్టే మిడక్క—కావలిస్తే పంచిరూపాయలు లాభం తీసుక్కుని నాకు రాయించేయ్" అన్నాడు.

తీరా రిజిష్ట్రీనాటికి తేలింది తన బావగారే మజరా సాహుక్క క్రింద మెరక్కపల్లం, మాగాణి చెక్కలు రాయించుకుంటున్నాడని. దస్తావేజుమీద సంతకం చెసుతూంటే అమ్మాయి చేతులు గడ గడ వణికాయి—దౌర్జన్యం భూమిమీదనుండి ఆకాశానికంటా సుడిగాలిలో లేసతోంది. దీన్ని చూసి భూదేవి నవ్వుతోంది. కంచె చేన్ను మేసేస్తోంది కాల వైపరీత్యంవల్ల. అమ్మాయి కనుకొలనుండి రెండు వేడి నీటి బిందువులు పొర్లి ఆమె బాలిసుండెను బండరాయిగా మార్చేశాయి. ఆమె ముఖం తీవ్రరూపం ధరించింది. "ఇంక మిగిలింది తోండిపంపు—పోనీండి నా అదృష్టంపండి గొడ్డుగేదె సింహలక్ష్మి ఎందుక్కొ్కాగూడదు" అని మాత్రం అంది కరణంతో. వీర్రాజు వగిడీ యెత్తులన్నీ సాగిపోతూంటే విర్రవిగి మిన్నుమన్ను అవకంతావుంది. "కాపూ కరణం నావాడైతే కట్టేసి కొట్టా" అన్నారు పూరికేనా?

నవమన్మథ నవ్యవసంతంలోనే తొలకరించింది. వీర్రాజు మేజరు కొడుకుల్ని, పెద్ద పాలేళ్లనీ హెచ్చరించి పెండలకడనే వ్యవసాయంపని ఖచ్చితంగా ప్రారంభించాడు. కర్వేటిచెక్క పల్లంలో అపుమడికి దుక్కిదున్ని, మందకుకాగత్తు చేయించాడు. పాట్టిచెల్క, చింతలపోడు పూరాగా నువ్వు పెట్టించాడు కత్తిరిలో. జమ్మిచేను ఇరవై యెకరాలూ మిరపతోటకు బాగా దున్ని సాడు—యూ ఫైవ్లీ పెంటగుట్ట వేయించాడు దానిలో. వెన్నపూస చేలో అంక పూరా బుడ్డచేను జల్లాడు కంది గలిపి. గోతల గర్వుకు పేరు కెనగ, కొర్ర కంది కలిపి పెట్టాడు. మాన్యం బీట్లో గొర్రవ వరి వేయించాడు. వ్యవసాయం నవ్వేసర్కి కలకలలాడుతోంది వీర్రాజు వ్యవసాయం—రోజూ చెంబుతో నీళ్లు పుచ్చుకొని తెల్లవారుఝామునే తోండిపంపుకు వెళ్లుతున్న అమ్మాయి పంపు పళ్లిగిలిస్తున్నట్టు తన్ను వెక్కిరిస్తుంటే నవ్వుకునేది. దేవుడు గూడా కసిగడ తాడా నామీద అని ఆమె అనుమానం—ఎటొచ్చీ ఆమె యీయేడు మూరన్నతో చేయించిన వ్యవసాయంకంటే ఆరుమళ్లు ఉల్క్రం చేయించి అప్పుల్ని విక్రయాలు పోయించడం—లేదా గారి ధర్మమా అని తడిక చెయ్యకుండా నివ్యంగా పాడుకోవడం మానివేసింది. భూమి మీద వున్నంతమట్టుకు. అన్నీ మనుష్యుల్ని కొట్టేస్కున్నాడు వీర్రాజు—ఇంతటి దాసుచేసిన నేరంగ యేమిటిని లతగోడులతో నాశ్యయంగా పాటూ యిమ్మని అడిగింది. నబువుగా మైనర్పడేంత ననడం—మరి క్రైస్తవులవాడూ ఇదే నోరో—తుదకు నాటూ యివ్వకపోతే కోర్టువాళ్లతోనాలు సుంచివాళ్లనుగూడా ఈంచే బంతటి దారుణం గూడా నిర్దాక్షిణ్యంగా చేసేవాళ్లే—కాలం మారిందంటున్నారు—ధర్మం నూరదని తాటి తంత్రంలనాటినుండి అంతా చెబుతున్నారు—మరి ధర్మంగాపాడే దేవుడు తన్నొక చూపు చూడదా' అంటూ ఆలోచిస్తూ ప్రొద్దుటినుండి సాయంత్రానికీ సాయంత్రంనుండి ప్రొద్దుటికి గంటలు లెక్క పెడుతూ కళ్లు పెద్దవి చేసుక్కుని కాలాన్ని సాగనంపుతోంది అమ్మాయి.

మన్మథుడు పూలబాణాలు మాసుకున్నాడు. కలకలలాడుతూ చిలకరించిన తొలకరి ఆర్ద్రలో ఆగిపోయింది. మళ్ళీ చుక్కపడితే ఒట్టు. నువ్వుచేలు వెర్రితలలేశాయి—బుడ్డచేను పొట్ట విసుసుకు పోయింది. వేరుసెనగ వెర్రిమాలం పెట్టింది. నోదుగాలి వీధుల్లో బూడిదను చేటలతో చెరిగినట్టు ఎగరబోస్తోంది. దబక లాతే చెరువులు ముమ్మారు తీసుకుని అమమళ్లు మాత్రం చాలీ చాల కుంటా తడుపుకున్నారు. ఈయేడు కరువేమో అని భయపడ్డారు ప్రజ—"దురంతాలకు దిగితే ఏమవుతుందీ? ఈపాటిమీద చెప్పేవాడూ లేడు. చెబితే వినేవాడు లేడు. అన్యాయం అగ్గి బుగ్గి పోతోంది. కొన్నాళ్ళకు కొల్లేరయి పూరుకుంటుంది" చాటునా మాటునా పలుక్కున్నారు క్రొత్త కోడళ్ళు. అమాయికలయిన ఉత్తమాయిల్లాళ్లు. దీనికొదరగా—ఇంకా తోండిపంపు వెక్కిరిస్తోవుంది అమ్మాయిని.

## 4

ఆర్ద్రనుండి ఆశ్లేష అయిపోయిందాకా వున్న వొరుపు నేలను వణికిప్పింది. "ఆర్ద్ర బిందించిందిరా—ఆశ్లేషలు వొరుపు" ఊరికే ఫుట్టా యాట్టా నాకెందుకు? అని తలనెరసిన కాపులు వ్యాఖ్యానించారు. ఈ నాలుగు కార్తెలూ కురవకపోవడంతో మెరక్క పెట్లు మెట్టెక్కాయి. పాతగింజలైపోయి గంజికి గిజగిజ మొదలైంది. సెరియలు దీసిన గరువులు, బీటలువారిన కవళ్లు చూసి రైతులకళ్లు చెమ్మగిల్లుతున్నాయి. గొప్ప తవ్వలకు, కలుపుతీతలకు నాదారు రైతులు చెబదుళ్లు దెచ్చి, నోట్లువ్రాసి పెట్టుబళ్లు పెట్టి బిక్కమొగాలేశారు.

మన్మథుడు మహారాజు—వివేవతలలో మునీశ్వరులతో గాలి చల్లి పూలవానలు కురిపించడానికి వెళ్లాడా అన్నట్లు మఖకార్తె ప్రవేశించిదాకా మబ్బుపట్టలేదు—ప్రథమపాదం అడుగుబెడుతూనే ఆకాశాన్ని రైయిగప్పింది మేఘం—శ్రావణ మేఘం అపురూపరంగా ఆవూరు రావడంతో ఆనందం మహోత్సవంగా గ్రామమంతా వెల్లివిరిసింది. రైతుబిడ్డ కళ్లు మిల మిలలాడాయి మెరుపుతీగలతో

పరాచికాలాడుతున్నట్లు. లేగదూడలు తోకలెత్తి చిందులేస్తూ తామే అయి సమ్మోదం ప్రకటిస్తున్నాయి. గిత్తల మెడలకు మువ్వలు. వీర్రాజు కొత్త పనిచొక్కా వేసుకొని కన్ను కొట్టపోయినట్లయింది.

తోండిపంపు చూసి అమ్మాయికి సంతోషం తో ఆకశకవాటించేం దానకరిసింది. సంపెపోతిగా సమ్మోదించింది. ఆకాశం చిల్లులు పడ్డదేమో అని జనం అదిరిపడింది. ఒకరాత్రల్లా తెగపడింది వర్షం. లేవటివాళ్ళు నిలువెత్తిపోరాయి. మర్నాటి ప్రొద్దుటికే దిబ్బలాకే చెరువుల్లో తేలుతూ చిరుకప్పలు గొంతుపెట్టడం ప్రారంభమైంది. తోండిపంపు నిండా గట్లు మొయ్యా నీరుపట్టింది. నూరన్న అరకలు మళ్ళించాడు అనంద సంతోషంతో పరవశమైన ఆకుమడి చూసి అమ్మాయి ముఖం విప్పారింది. నారుమందిని జెట్టింది. వూడ్పుకు— నాల్గుకట్టల మట్లలు, గూడెంచాపలు, తాటాకుగొడుగులు తానే సప్లయి చేసింది ఉడుకుగంజితో. పైన ముస్తాబు—వొంటినిట్టి పట్టుకొని జనపగూడలు, నోట్లో చుట్ట, వొరిసిన చేతుల్లో వరినారు, పదాలు పాడుతూ, పరాచికాలాడుకుంటూ, సై అంటే సై అంటూ మధ్యాన బాడిలో నిలబడే తూబతో అగ్గి అందిస్తూ నూరన్న అదిలిస్తూంటే తోండిపంపులో వూడ్పుసాగింది. కొము పంపుమీద వరిచేను పరిగెత్తింది. దంపవ్యవసాయమే అంత. నిన్న బీడు నేడు చేను. 'గాడిద గం పెడు ఊకమేసిం'దని మెర్క ఎంతవుంటే కొంరా బండిగింజలయ్యే పంపుక్రింద బలాదూరు.

ఊరంతా తోండిపంపు సోద్యం గురించిన గోలే—వీర్రాజు చెవులు వినలేక తుప్పుపట్టాయి—కౌలక్రిందనుంచి రెండువేల చిల్లర అప్పు రూపాయలు తెచ్చిన అమ్మాయి ముదరూడ్చుకని కూర్చోబెట్టించింది. కూలిజనమంతా వారంరోజులు తోండిపంపు నిండా నేవున్నారు. ఆకు బొట్టమూపుగా పరిపోయింది. గట్లు వెల్లకుండా వేయించి చెంగలు నరికి పెసలన గప్పించాడు నూరన్న. 'ఆసెది ఆవేశంలో తీసుకుందీ పంపు' అని మొదట్లో అనుకున్న నూరన్న అంబలిలాగా జవసత్వాలతో బంగారంపండే తోండిపంపులో మెదిపట్టి చూసి యకరం గరిసె రాలాలి అని గుణించుకున్నాడు.

ఎకరం గరిసెపండాలనుకొన్న బుడములు నాలుగూ, మూడూ ఏమంతై వూరుకున్నాయి. నువ్వుచేల రాలిక లెక్కలోకి రాలేదు. వెన్నెల అంతా తప్పకాయే. నీవు లేకపోతే నేనుమాత్రం చావనా? అని కొరకొరలాడింది. పాపం! కందిమొక్కలు బుస్కు, వేరుశెనగ తీసేసిన చేలలో ఒంటరి బ్రతుకు అనుభవిస్తూ మఖవానకు మళ్ళీ సంతోషాన్నే ప్రకటించాయి. వీర్రాజు తాపుపెట్టుబడి లెక్కలు వికృతంగా వెక్కిరించాయి. సావుకార్ని అదలించి తిరిగి రెండువేలు దెచ్చాడు తొలకరిపోతే పోయింది పైరెక్కడికి పరుగెడుతుంది. దున్నండెహేస్ అని కొడుకుల్నీ పాలేళ్ళనీ హెచ్చరించాడు.

కాని కాలాన్ని కట్టగలవాడీనాటివరకు పృథ్విమీద ఎవడూ పుట్టలేదు. మరచిపోయిన వానవంతను అదేపనిగా ఏనుగులొండా బలలో వొంపుతున్నట్లు మన్మధుడు సుమ్మరిస్తుంటే దాన్ని భూదేవి కందియ్యడానికి ఆకాశం ఆయాసపడుతోంది. మఖ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి వానలు కురిశాయి. విశాఖ విసిరేసింది.

కనలు పూ పెక్కాయి. కొత్తపూత కొడవేకాయి. వడ్లుగింజమీద బల్లల్లో ట్రోనికాదని గంగకాట్ల గాడింపు. వొంతునీరు యువ్వగా ఆదడపన్న వీర్రాజు ఆసి చెవికొర్కా వాలోయే—" అని వెక్కిరిస్తున్నట్లు తోండిపంపు పచ్చగా పెరిగే వరికర్రలతో కొర్కెన్ని విరిసినట్లుచూసింది. ప్రతిరోజూ సందె—వీర్రాజుకు ఊటదినుకపరుసు గొంతతేగు—"పేనలే పరువుపంటను. కొందనాడు చావంలేదు" అంది ఉత్తరలో జల్లిస్తా, ఊపెక్కిపోయిన జొన్నచేను. దీనికితోడు కరువులో అధికదానమని విశాఖనీసుకున్న వాళ్ళు కర్రల్ని వొరగజెట్టింది. అంటుకేగాబోలు పొన్నచేను హామీ యిచ్చింపటు రైతుకి "స్వాతిచల్లగావుంటే విశాఖ విసరకుండావుంటే బుట్టలో వెళ్ళి బళ్ళతో ఇళ్ళకొస్తానని"—మరి యీ యేడు స్వాతి కురిసింది. విశాఖ విసిరింది. వీర్రాజుముఖం ఎలా విరుస్తుంది? మిరప తోటలకు ఎర్రతెగులుబట్టింది. ఎంతడబ్బుపెట్టి మందులుకొని జల్లినా ముడతాకు విడలేదు, యెర్రరంగు పోవలేదు—మిరప మొక్క లేవలేదు—వ్యవసాయ డిపార్టుమెంటు వారికిమాత్రం వేయిరూపాయలకుపైగా మందుల అమ్మకంవల్ల లాభించింది.

మంచి పెంచుకుంటూంటే చెడు సిగ్గుతో ముఖంకంచుకుంటోంది. రోజుకొక క్రొత్తరంగుతో నవలెత్తుగా నిలువెత్తుకపైగా నల్లగా తోండిపంపులో వరి పెరిగిపోతుంటే జమ్ముచేను, పొట్టిచెల్క, పెన్నపూస చేలోలంక, గోతలగర్వు వగైరా వీర్రాజు ఖేతల్లో జొన్న, మిర్చి, ఉల్వ, చోడి మాడలేక గుడ్లలో నిప్పు వేసుకుని ఏడుస్తున్నాయి. విశాఖ విసురుకుగూడా విరగబండిన తోండిపంపులో వరికర్ర వాలకపోవడంతో రైతులు ఆశ్చర్యపడ్డారు. "అమ్మాయి అదృష్టం—పుట్టాక పంపులో ఇంత వరి నేమూడలేదంటే—గొడ్డుగేద సింహాలక్ష్మి అయిందిరా. చెరపకురా చెడేవు అన్నారిందుకే" ఇలాగ్గా దారినబోయిన ప్రతివాడి వ్యాఖ్యనూ వినలేక విసిగిపోయింది తోండిపంపు. కార్తీకమాసంలో కోడిపుంజునుకోసి పాతిపెట్టించాడు నూరన్న. మఖకార్తెలో వూడిస్తే మగురమీది కర్రగూడా పండుతుందన్న సామెత అక్షరాలా ఋజువయ్యింది.

* * *

# 5

పుష్యం అంతంలో వీర్రాజు లెఖ్ఖవేసుకుంటే తేలిన కొరకి మెరక ఫలసాయం పుట్టి జొన్నలు. ఎనభైమళ్ళమిర్చి. వొట్లోవి పదిగోన్లు చోళ్ళు. కందులు మూడువేల మోపూగలిసి గరిసె. ఉలవలు పాతిక ఏదుంలు. ధాన్యం నాలుగుగరిసెలు. తోండిపంపు గోసి అంభీరాల్లాగ వరుసగా ఇరవైకుప్పలు వేశారు. యకరం లేదంటే గరిసె అని అందనావేసుకున్న వీర్రాజుకి నిద్రబట్టలేదు. ఆ ధాన్యం ఎలాగైనా వాళ్ళకు దక్కనియ్యగూడదనుకున్నాడు. ముదటపేచీ లేవదీశాడు.

రాత్రింబవళ్ళు కాపలా కాసి కాసి నూరన్న నూర్పిడికి బంతులు మాట్లాడాడు—ఎగరబోతకి ఇరవై జోళ్ళ క్రొత్త చేటలు కొంది అమ్మాయి. కళ్ళాలు చెక్కకాడు. రేపు ప్రొద్దున్న మొద

పెదతాత పార్వీదీ అనగా కోర్టు అమీనా జప్తు ఆర్డరు పట్టుకొచ్చి అమ్మాయి కండించాడు. అందరి సంగతులు చూసుకుని అమ్మాయి నిశ్చేష్ట కాలేదు. వీర్రాజు పాటాల్లో తోసుందనీ, మళ్ళీ వేయించాలనీ అప్పటిదాకా అయితేజ ఆప్తు చేయించాలనీ పిటీషను పెట్టాడు కోర్టుకు. తలపెట్టిన పనికి ఇలా విఘాతం కలిగించేమిరా దేవుడా అనుకుంది. రప్పలకు కౌపాలావుంచి వూరంతా టముకు వేయించి మాదిగాడికి రూపాయి బత్తెం యిప్పించి మధ్యవర్తుల యెదుట రసీదు వ్రాయించి నిశానీ వేయించి వీర్రాజు కొపుదగ్గర కాలంట్రీ వసుపుల్ని వెళ్ళిపోయాడు అమీనా.

రాత్రి అంతా అమ్మాయికి ఆలోచన తట్టలేదు. జప్తు ఆపు చేయించవలసిందిగా కోర్టుకు అర్జీ పెట్టుకొంది. కాని అది అంత త్వరగా తేలుతుందా. రెండువందల రూపాయలు తగలేసి అంటీల మీద అర్డర్లు పుట్టించుకొచ్చేసరికి నెలా పదిహేను రోజులు గడిచి పోయింది. నూర్పిడి సాంతం అయ్యేటప్పటికి నెలరోజులు పట్టింది. "అయితేనేం సాధించిందిరా అమ్మాయి" అన్నారు అంతా. తొండి పంపు మొత్తం యాభై గరిసెలూ రాలడంతో మెరక పదెకరా లుంటేనేం యీ పంపులాంటి పల్లం యకరంవుంటే చాలదు? అనుకున్నారు. మనిషికోమాట చొప్పున చెప్పి మన్మథ గడచి పోయింది. వీర్రాజు అన్ని ఎత్తుల్లోను నెగ్గాడుగాని యీ ఆఖరి పన్నుగడలో గెలవలేకపోయాడు. ఎందుకో కూడా తెలుసుకోలేక పోయాడు. అమ్మాయి అద్దెకుచ్చుకున్న కొట్లు చాలలేదు ధాన్యా నికి. అటుకులు గొట్టుకోవడానికి కుంచెడూ మంచెడూ పంచి పెట్టింది ముత్తైదువులకు—కరణంగారికి రెండు కొటాలు బాగు చేయించి బహుమతీ యిచ్చింది. దేవుడున్నాడని నేడు దిలాసా చిక్కింది ఆమెకు.

జొన్నలకు బేరగాళ్లు రావడంలేదు—మిర్చి మణుగు పాతి కమ్మింది పదహారుకి పడిపోయింది. కందులు రూపాయికి రెండు కుంచాలిస్తాం కొనమని భాయదాదారుడు ఎంత బ్రతిమాలినా షావు కార్లు కరెక్కడంలేదు. ధనియాలు నాటయా బైకి అడిగిపోయారూ పుట్టి, చోట్ల మూలబడి ముక్కుతూ మూల్గుతున్నాయి—ఊలవలకు ఎగుమతీ రావాలని ఎదురుచూస్తున్నారు. ధాన్యం పుట్టి పాతిక రూపాయలుచేసి మిల్లుదార్లు నిల్వకని అడిగితే అమ్మాయి బాయ పెట్టింది నలభై గరిసెలూ నూరు రూపాయల నోట్లకట్టలు క్రొత్త కొట్టంపనుంచి అప్పుడే వచ్చినవని లెఖ్ఖ పెట్టుకుంది అమ్మాయి.

మన్మధుడు శెలవు పుచ్చుకున్నాడు దుర్ముఖికి ప్రవేశ మిచ్చి. ఇవాళ సంవత్సరాది. చిరిగిన చొక్కాలు దొడుక్కొని, చా-చాలని గంజితో అంటిపెట్టుకున్న కడుపులతో 'ఈ పంపు మాదే లే అయితేనేం మా రాత ఇలా గయింది' అని తొండిపంపును చూస్తూ దారిన యీడిగలబడుతూ బడిలోకి వెళ్లే అమ్మాయి కొడుకులు వెంకట్రాజూ, శ్రీరాములూ క్రొత్తచొక్కాలు తొడుక్కొని మువ్వలగట్టున నరెడ్ల సవారీబండిలో కొండ్రకోట నూకాలమ్మ తీర్థానికి వెడుతున్నారు. మల్లురేకు సరిక్రొత్తది గట్టుకొని, మెడలో జగినీనాను, చేతికి మురుగులు పెట్టుకొని బండిలో కొసన కూర్చున్న అమ్మాయి దారివారనే వున్న తొండిపంపుకేసి తొంగిచూసింది. వారిబండికి వెనకనే వచ్చి కలుసుకొంది వీర్రాజుగారి సుగాలి కోడెల్ని గట్టిన పెట్టిబండి. మువ్వలు సవ్వడిచేసి అమ్మాయి దృష్టిని అటు లాక్కున్నాయి. లోపలికి చూసింది. వీర్రాజు, భార్య మంగమ్మ, కొడుకులిద్దరూ వున్నారూ—"తప్పించరా బండి" అదలించాడు తొట్టిలో గూర్చున్న కొడుకును వీర్రాజు—క్రుటిలో సుగాలకోడెలు పెడగా బండినిలాగి కూరన్న తోలు తున్న అమ్మాయి గారి పెట్టిబండిని తప్పించాయి—"తప్పుకోమా వయ్యా" అని రోషంతో రెండునరెడ్లవీపులమీదా బరువుగా చరిచాడు వెంకట్రాజు—అంతే. వాటికి శివెత్తింది. తోకలెట్టి పెట్టి నాలుగుకాళ్లసవారీ దీశాయి. రెండు అంగల్లో వీర్రాజు బండిని దాటేసింది. వీర్రాజుకు అరవయ్యేపడిలో కాటికి కాళ్లు చాచుకొన్న గ్రామీణ నిరంకుశత్వానికివలె కోపంవచ్చింది. గిత్తల్ని తోకలు మెలేయించాడు పెద్దకొడుకుచేత—తొండిపంపు మళ్ళలో నాటిన సర్వేరాయి, కొట్టవచ్చినట్టుండి త్రోవనబోయే వాళ్లను వెక్కిరించే నల్లకాటేయురాయికి తాకింది సవారీబండి చక్రం. బండి వొరిగింది. పంపుగట్టుకు బెట్టేసింది ఇవతలి చక్రాన్ని దాపటిది. క్షణంలో బోల్తాకొట్టింది వీర్రాజుబండి. నిలువుకు పైగా యెత్తునపెరిగి ఇరవైవేలకట్టకు లొక్కరాదని ఈర్ష్యతో ఇప్పటిదాకా వీర్రాజుమనసులో విసవిసలాడిన జనుముచేను పరుపులాగుండి వాళ్లను అదుకోకపోతే ఎంతో ప్రమాదంలోబడి పోయివుందురు. చేనునిండా విరగబూసిన పూలతో బంగారు పొన్నులా మెరుస్తున్న జనుముతో పకొలున నవ్వింది వీర్రాజు పాటును చూసిన తొండిపంపు.